119

# గేదె మనసులు

గేదెలు డామ్ కేర్ మాష్టర్లు. గేదె శుభ్రంగా నీటుగా అలంకరించుకున్న సినిమా ష్టారులా ఆకర్షణీయంగా ఎలా వుంటుంది? ఆతీవ్రాణీలా వుండమన్నా వుండదు. గేదేల ఫిలాసఫీ అంతా బురద ఫిలాసఫీ. అవి బురదలో పడుకున్నపుడు ఒకొక్కటి అరడజను బాక్సాఫీసుహిట్లు తీసిన సినిమా ప్రొడ్యూసర్లలా నిర్లక్ష్యంగా చూస్తాయి మనకేసి. బురదచేత ఆకర్షింపబడి మనలను బురదలోకి లాగాలన్నట్లుగా చూస్తాయి. గేదెలు కవి

త్వం రాస్తే బురదను మెచ్చుకుంటూ రాసిన వాడికి సహస్రఘట బురదాభి షేకం చేస్తాయి.

గేదెలకు భావాలుండవని ఎవరంటారు? ఆలోచనలు కలగవా? కలిగితే కలగవచ్చు. బురదలో పడుకున్న గేదె హృదయం రకరకాల భావాలను విహరింది. గేదెలుకూడా స్త్రీజాతే కనుక- నాటి స్త్రీజాతిని మానవులలో చూడటం వలన కలిగే రకరకాల భావాలతో అవి మునిగితేలవచ్చు. (గేదెలు బురదలో మునిగినట్లు....) అని మనస్త్రీల కట్టు-బొట్టు వ్యవహారాదికాల్ని గూర్చి ఏమనుకుంటాయో వూహిస్తే నాకు పరమ ఆశ్చర్యంగా ఉంటుంది. ఆసుపత్రులకు వెళ్ళడంలేదు. డాక్టర్లులేకుండా? నర్సులు లేకుండా కన్నతల్లి చేసేపని చేస్తాయి కొన్ని గేదెలు. గేదెకూడాకంటుంది. తింటుంది. పాలిస్తుంది.

స్వచ్ఛమైన కమ్మటి తీయని పాలు- అలాటి పాలుతాగి ఎలాటి మంచిపనులైనా చేయవచ్చు మనం. కాని అడ్డమైన ఛండాలపు పనులు చేయడం మానలేకుండావున్నాం మనలో మనం. పిల్లల్తో రిక్షాలో వెనుక మొగుడు గారు తొప్పుతూ సైకిలు తొక్కుతుండగా- అప్పుడే బురదలో నుంచి లేచిన బురద రాణిలా వయ్యారంగా తోకాడించుకుంటూ రోడ్డుమీద హొయలు వొలకబోస్తూ అడ్డంగా నడిచిపోయే గేదె మనసులో మనల్ని చూస్తే ఏయే వూహలు చెలరేగుతాయో చెప్పలేను. అబ్బ! అవి ఊహాకందనివి. మనుష్యులలో కళ్ళు కుట్టి మరిసహించలేకే కాబోలు అవి అప్పుడప్పుడు కొమ్ములు విసురుతూ వుంటాయి. మనమీద కొమ్ములు విసరి బురద చిమ్మక పోతే మనకి గేదెల ఫిలాసఫీ ఎలా తెలిసేడుస్తుంది?